# "చావేర్ ఖాద్"

**కథానిక**

మల్లాది
వెంకట కృష్ణమూర్తి

భువనేశ్వర్‌నుంచి కటక్‌కి రైల్లో షుమారు ముప్పావుగంట ప్రయాణం. రైలుకోసం ఎదురు చూస్తూండగా ఆ అబ్బాయిని చాలా సార్లు ప్లాట్‌ఫారంమీద చూసాను. నేనెక్కిన పెట్టెలోనే అతనూ ఎక్కాడు. నావంక ప్లాట్‌ఫారం మీదే కాకుండా, రైలుపెట్టెలో కూడా దొంగ చూపులు చూస్తున్నాడు.

మగాళ్ళు అందంగా వుండరని ఎవరంది? ఈ అబ్బాయిని చూస్తే 'అబ్బా' అనిపిస్తుంది నాలాంటి కన్నెపిల్లలకి.

కాలక్షేపానికి అటుకులు నములుతూ, దొంగతనంగా నేను కూడా ఆ అబ్బాయిని గమనించసాగాను. ఒకరికొకరం అప్పు డప్పుడు పట్టుబడి పోతున్నాం. నా బుగ్గలు సిగ్గుతో కెంపులవుతున్నాయి. ఆ అబ్బాయి సన్నగా నవ్వుతూ తల తిప్పుకుంటున్నాడు. అయినా మళ్ళా దొంగతనంగా నా వంక చూస్తున్నాడు. నేను కూడా రహస్యంగా ఆ అబ్బాయిని చూడకుండా వుండలేక పోతున్నాను.

ఇది వయసులోవున్న మగ, ఆడపిల్లల బలవత్తర నైజం. ప్రకృతిలోనేవుందీ జబ్బు....నల్లటి వుంగరాల జుట్టు. తడి కళ్ళు. కళ్ళు కరిగిపోతాయేమోనన్నంత తడిగా, అందంగా, వెలుగుకి మెరుస్తూ....ఆ కళ్ళ లోకి చూస్తూ అతని భార్యగా జీవితాంతం గడిపేయొచ్చనిపించింది.

ఏం చేస్తున్నాడో? ఎక్కడికో? ఎందుకో? పెళ్ళి అయివుండదు. ఏ రాష్ట్రం వాడో? ఒక్క సారి నన్ను పలకరిస్తే నోటి ముత్యాలు రాలిపోతాయేం? ధైర్యం లేక? అసలు పేరే మిటో?

ఆలోచిస్తున్నాడా? ఏం ఆలోచిస్తున్నాడు? నా గురించా? తప్పకుండా నా గురించే.

దారిలోవున్న మహానది మీదవున్న రైల్వే బ్రిడ్జ్‌ని ఓడించింది రైలు. కంపార్ట్‌మెంట్ లోని వాళ్ళంతా బయటకి, నీళ్ళవంక చూస్తూంటే, అతను ధైర్యంగా నా వంకే చూస్తున్నాడు. ఆ కుడి కాలుని ఒకసారి నాలుగైదు అంగుళాలు ముందుకు జరిపితే, జరీ అంచు కిందనుంచి కనబడుతున్న నా ఎడం కాలి వేళ్ళు తగులుతాయి అతనికి మధురంగా.

జరపడేం?

కటక్‌లో ఆగింది రైలు భారంగా. అంత కన్నా భారంగా దిగాను. కిటికీలోంచి నాతో మాట్లాడాడు, ప్లాట్‌ఫారం మీదవున్న నాతో.

---

**ధనస్వామ్య వ్యవస్థలో శిల్పం: శ్రీ శ్రీ**

సామాజికులు అజ్ఞానంలో వున్నంత కాలం చేతకాని వాళ్ళు శిల్పం పేరిట మోసాలు చెయ్య డానికి వీలుంది. ఇందుకు ధనలాభం అనే అదనపు ఆకర్షణ కూడా తోడ్పడుతుంది. అన్నిటిలాగ కళకూడా ధనాకర్షణకే ఒక మార్గం అయిపోయింది. ధనస్వామ్య వ్యవస్థ అనే జంబుఖానా కింద శిల్పం చిక్కుకున్నంత కాలం యీ ఉక్కిరిబిక్కిరి తప్పదు.

ఏ పరిస్థితులలో శిల్పం పుడుతుందో ఆ పరి స్థితుల ప్రభావం ఆ శిల్పం మీద ఉండి తీరు తుంది. పరిస్థితుల ప్రాబల్యాన్ని తప్పించుకుందా మనే తహతహ మాత్రమే కళాజీవి కనబరచ గలడు గాని, ఎన్నడూ దానిని అధిగమించలేడు. అయితే ప్రతికూల వాయువులు ఎంత తీవ్రంగా వీస్తూ ఉంటే అంత దృఢంగా వాటి నెదుర్కొని సాగించే పోరాటంలోనే ఉత్తమ శిల్పానికి ప్రోత్సాహం వుంది.

అసాధ్యాన్ని సాధించడానికి మార్గాలు అన్వే షిస్తున్నప్పుడు కళాజీవి అనుభవించే అశాంతి లోనే మహాకావ్యం ఆవిర్భవిస్తుంది.

తన కళ్ళని మించిన తీయని కంఠంతో నాతో అన్నాడు.

''చావేర్ ఖాద్''

చిరునవ్వు చిందించి గేటువైపు నడిచాను.

'చావేర్ ఖాద్. చావేర్ ఖాద్.'

ఆ మాటలు నా మనసులో మననం చేసుకుంటూనే వున్నాను ఇంటికి చేరుకునేదాకా.

'చావేర్ ఖాద్'

అబ్బ! ఎంత తియ్యటి. శ్రావ్యమయిన కంఠం. అంటే అర్థం ఏమిటి? అసలే భాష అది? ప్రేమకు భాష ఒక అడ్డం కాదు. నాకు తెలుసాపదానికి అర్థం.

'నిన్ను ప్రేమిస్తున్నాను.' తప్పితే....

'మీరు అందంగా వున్నారు'.

అతన్ని పెళ్ళి చేసుకుంటే ఎంత అదృష్టం? చేసుకుంటాడటా? అయినా నా మొహాన ఎలాంటివాడు రాసిపెట్టి వున్నాడో?

బావ నాతో హాస్యం ఆడుతుంటాడు తరచు.

''బావా చావేర్ ఖాద్'' అన్నాను రహస్యంగా. బావకి ఒరియా, బెంగాలీ, హిందీ భాష వొచ్చు మరి.

''అబ్బో. అప్పుడే ఒరిస్సాలో బెంగాలీ నేర్చుకున్నావే!'' అన్నాడు బావ.

ఆ దొరగారు బెంగాలీ బాబన్నమాట!

''ఆ మాటకి అర్థం ఏమిటి బావా?'' సిగ్గుపడుతూనే అడిగాను.

''అటుకులు''

బిత్తరపోయాను.

''అటుకులా?'' రైల్లో అటుకులు తిన్న సంగతి గుర్తొచ్చింది.

''అవును. బెంగాలీలో అటుకులని 'చావేర్ ఖాద్' అంటారు.''

ఎంత తియ్యటి భాష? కాదుకాదు. నాది ఎంత తియ్యటి వూహ!!

ఆ పదానికి అర్థం తెలుసుకోకుండావున్నా బావుండేది. చాలాకాలం మరికొన్ని తియ్యటి వూహలు ముసురుకుంటూండేవి నాలో.

స్వీకారం

## మృచ్ఛకటికం-నాటి సమాజ స్థితిగతులు

శూద్రకుడనే రాజు సుమారు 15 వందల సంవత్సరాల క్రితం సామాజిక స్పృహతో రాసిన యీ అపూర్వ సంస్కృత నాటక యితివృత్తకాలంలో బానిసవ్యాపారం ముమ్మరంగా సాగుతుండేది. కథా నాయకుడు చారుదత్తుని వద్ద పని చేసే వర్ధమానుడు, కథానాయిక వసంత సేన వద్ద పనిచేసే మదనిక, దుష్టపాత్ర శకారుని వద్ద ఊడిగంచేసే చేటుడు వీరందరూ బానిసలే. కొందరు క్రీత దాసులు. మరికొందరు గర్భదాసులు. మనుషులు తాము చేసిన అప్పులు తీర్చలేక నడివీధుల్లో తమకు తామే అమ్ముడుపోతుండేవారు. ద్వితీయాంకంలో సంవాహకుడు తన్నుతానే అమ్మజూపుకోవడం కనిపిస్తుంది. సంవాహకుడు జూదం ఆడి సర్వం పోగొట్టుకొన్నాడు. పైగా బాకీపడ్డాడు. జూదపు అప్పులు వసూలు చేసే సభికుడు అతనిని పట్టుకొన్నాడు. ఏం చేస్తాడు? దారే పోయేవారిని పిలుస్తాడు.

''అయ్యా! పదికాసులిచ్చి నన్నీ సభికుడి దగ్గర కొనుక్కోండయ్యా! ఏమంటారు? ఏం చేస్తావనా? మీ ఇంటి పనులు చేస్తానయ్యా! అయ్యో. సమాధానమేనా చెప్పకుండా వెళ్ళిపోయాడే. కానీ, ఏంచేస్తాం. ఈయన ఎవరో, ఈయన్ని అడుగుదాం. అరె. నావేపేనా చూడకుండా వెళ్ళిపోయేడే. అయ్యయ్యో....''

నాడు అది సర్వసామాన్యమే. అమ్ముడుపోయిన బానిసలు తమతమ యజమానుల